# విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన **నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో** ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

రామసముద్రం, నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, ఒంటిమిట్ట మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

**8897594213, 9515583664**



నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

18వ వసంతంలోకి

**అన్నమయ్య**

శుక్రవారం 18 ఏప్రిల్ 2025 : పేజీలు 8




# అంతా తేడానే...

- -రెవెన్యూశాఖలో అప్పటి తేడాసింగ్ ఎవరో?
- -పట్టాలు దళితులవి,, ఆన్లైన్ మరొకరికి,,,
- -అడంగల్ పసలి నెంబర్లతో పాటు ఖాతా నెంబర్లు కూడా మారిపోతాయా?
- -దళితుల పేర్లు లేకుండా ఇతరుల పేర్లు అడంగల్ ఆన్లైన్‌లోకి ఎలా వచ్చాయో?
- -కలెక్టర్ గారు అర్హులకు న్యాయం చేయండి,,,
- -వేడుకుంటున్న దళితులు,,,



అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లి మండలం పెద్ద ఓరంపాడు రెవెన్యూ గ్రామంలోని సర్వేనెంబర్ 2198,2199,2022లో జరిగిన పట్టాలు, ఆన్లైన్లు,అడంగల్‌లో జరిగిన తేడాలు చూస్తుంటే రెవిన్యూ శాఖలోని ఒక తేడా సింగ్ చేసిన చేతివాటం వలన అనేకమంది అర్హులతో పాటు, విలువైన ప్రభుత్వ భూములకు ప్రైవేటు వ్యక్తులు యజమానులు అయ్యారు. మరి ప్రభుత్వ జీతాలు తీసుకొని ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ భూములను ధారాదత్తం చేసిన ఆ రెవెన్యూ అధికారి వలన ప్రస్తుతం ఉన్న అధికారులు తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి.




2లో

## ఎవరొచ్చినా మా గోడు పట్టించుకోరా?

2లో

- -కె.అగ్రహారం ప్రజల అవస్థలు నాయకులకు,అధికారులకు పట్టవా?
- -యేళ్ల తరబడి నరక కూపంలో పోవాల్సిందేనా?
- -రహదారి కోసం కొత్తపల్లి అగ్రహారం ప్రజల ఎదురు చూపులు,,,





## తుమ్మల బయలులో ఎకో క్లబ్,,,



పుల్లంపేట, మేజర్ న్యూస్: గురువారం పుల్లంపేటలోని మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఎకో క్లబ్ అనే కార్యక్రమంలో భాగంగా ఫారెస్ట్ అధికారులతో సమన్వయంతో మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో తుమ్మల బైలు రిజర్వ్ ఫారెస్ట్‌లో విద్యార్థులకు మరియు

మిగతా 2లో

## ప్రజల అవసరాలకు తగినంత ఇసుకను నిల్వ చేయాలి

- -ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలి
- -జిల్లాలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలి
- -సోలార్ ప్రాజెక్టుల భూసేకరణను వేగంగా పూర్తి చేయాలి
- -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

3లో



## రైల్వేకోడూరులో 30వ తేదీ నుండి గంగమ్మ జాతర



రైల్వేకోడూరు మేజర్ న్యూస్: రైల్వేకోడూరులో 30వ తేదీ నుండి గంగమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు గంగమ్మ తల్లి జాతర కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం చాటింపు తో ప్రారంభమైన గంగమ్మ జాతర గురువారం దున్నపోతును వెంట తీసుకుని గంగమ్మ ఘటంతో జాతర అయ్యే లోపల ప్రతి ఇంటికి ప్రతి వీధిలో దున్నపోతును ఊరేగిస్తారు . ఈ సంవత్సరం భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గంగమ్మ జాతర వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని గంగమ్మ జాతర కమిటీ నిర్వాహకులు చెప్పడం జరిగినది, అంతేకాకుండా ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరులోని ప్రజలందరూ పాల్గొనడం జరిగినది అని మీడియా వారికి తెలిపారు.

## బడిఈడు పిల్లలని బడిలో చేర్పించండి

### - మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ అవగాహన



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బీసీ కాలనీ),బి.కొత్తకోట మండలం,అంగన్వాడి ఉపాధ్యాయులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం,ప్రధానోపాధ్యాయులు ఎస్.ఖాజా పీర్,మండల విద్యాశాఖ అధికారి ఆర్.రెడ్డి శేఖర్ తదితరులు బి.కొత్తకోట మండలంలోని స్థానిక బి.సి కాలనిలో ఐదు సంవత్సరాలు ఆపై వయస్సు ఉన్న పిల్లల గృహాల దగ్గరకు వెళ్లి ఇంటింటికి తిరిగి వారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ప్రస్తుతం ఉన్న (1 నుండి 5 తరగతులు) 151 విద్యార్థుల సంఖ్యను 2025 - 2026 విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య 200 దాటే విధంగా చూడాలని మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ ప్రధాన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ బృందానికి సూచించారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలను ప్రజలకు వివరించాలన్నారు.

## కేత సుబ్బరాయుడు కర్మ క్రియలకు హాజరైన వైసీపీ నాయకులు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గంలోని నారాయణ నెల్లూరు లో కేత ఈశ్వరయ్య తండ్రి కీర్తిశేషులు కేత సుబ్బరాయుడు కర్మ క్రియలకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించడం జరిగింది. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో కోడూరు సర్పంచ్ బుడిగి శివయ్య, కోడూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర, పగడాలపల్లి వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ భూంపల్లి నాగరాజా కొర్లకుంట శివశంకర్, బైసాని కిరణ్, తన్నీరు ఆంజనేయులు ఎంపీటీసీ మొదలగువారు నివాళులర్పించారు.

## అంతా తేడానే,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఎక్కడైనా ఒక సర్వే నెంబర్ కు సబ్ డివిజన్ జరిగితే అక్కడ సబ్ డివిజన్ జరిగిన విస్తీర్ణంతోపాటు, ఏకంగా పట్టాలు పొందిన వారి పేర్లకు బదులు ఇతరుల పేర్లు ఆన్లైన్లోనూ, అడంగల్ లోను దర్శనమిస్తున్నాయి. మరి అసలైన లబ్ధిదారులు ఎలా గుర్తించారంటే అసలైన డీకేటి రిజిస్టర్ లో మాత్రం వారే ఉన్నారు. మరి లబ్ధిదారుల పేర్లు కాకుండా అడంగల్ లో ఆన్లైన్లో వేరే వారి పేర్లు ఎలా వచ్చాయి అంటే మాత్రం ముమ్మాటికి రెవిన్యూ అధికారుల మాయ అని స్పష్టంగా అర్థం అవుతుంది. మరి సదరు రెవెన్యూ అధికారి ఎందుకు ఇలా చేశాడో తెలియదు కానీ ఆయన చేసిన తేడా పనుల వల్ల ప్రస్తుతం లబ్ధిదారులు లబోదిబో అంటున్నారు.

**సర్వేనెంబర్ 2198, 2199లో అన్ని తేడాలే,,,,**

ఇంకా 22 02 లో ఎవ్వరికి పట్టాలు ఇవ్వకపోయినా దాదాపు 25 ఎకరాలకు పైగా ఇతరుల పేర్లు ఆన్లైన్ లో దర్శనమిస్తున్నాయి. అలాగే అడంగల్ లో కూడా దర్శనమిస్తున్నాయి.

**కొసమెరుపు:** అడంగల్లో పసలీలు మారిన సమయంలో పసలీ నెంబర్లు మారినట్లు సదరు ఆన్లైన్ సంబంధించిన ఖాతాలు కూడా మారడం విశేషం. మొత్తానికి పెద్ద ఓరం పాడులో ఒక తేడా సింగ్ లా మారిన అధికారి చేసిన తేడా పనుల వలన పట్టాదారులైన దళితులు ఇబ్బందిపడుతుంటే, ఆన్లైన్లో దర్శనమిస్తున్న వారుమాత్రం దర్జాగా భూమి స్వాధీనం చేసుకునేందుకు అనేక దారులు వెతుకుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టాదారులకు న్యాయం చేసి నిబంధనల విరుద్ధంగా ఉన్న ఆన్లైన్లను తొలగించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు రెవిన్యూ గ్రామంలోని సర్వేనెంబర్ 2198 లో జరిగిన అవకతవకలపై ఒకసారి చూద్దాం.

పట్టదారులు: 2198 /2 - గొంటు నరసమ్మ -1.50 ఎకరాలు
2198/3-ఎలక చర్ల రమణమ్మ-1.60 ఎకరాలు
2198/4-గొంటు నాగమ్మ-1.50 ఎకరాలు
2198/5-గొంటు లింగమ్మ-1.50 ఎకరాలు
2198/6- గొంటు రాజమ్మ -1.50 ఎకరాలు
2198/7- గొంటు సావిత్రమ్మ -1.50 ఎకరాలు
2198/8 - గొంటు చిన్నక్క -1.50 ఎకరాలు
2198/1 -7 ఎకరాలు ఎవరికి పట్టాలి ఇవ్వలేదు.

**ఆన్లైన్,అడంగల్లో ఉన్న వివరాలు**

2198 -1 , కొత్తవి శంకరమ్మ -4.30 ఎకరాలు
2198 -2, మాదినేని అంజనాదేవి -4.50 ఎకరాలు
2198-3 అన్ సెటిల్ 2198 - 4 అన్ సెటిల్
2198/3 , శేఖర్ రాజు -4.10 ఎకరాలు
2198/4, మనోహర్ రాజు 4.10 ఎకరాలు

ఇందులో కొసమరుపు ఏమిటంటే సర్వే నెంబర్ లోని సబ్ డివిజన్ నెంబర్ డాష్ 3, డాష్ 4 అన్ సెటిల్ లో ఉంటే అదే సర్వే నెంబర్లు బార్ 3, బార్ నాలుగు వేసి ఆన్లైన్ చేయడం. అంటే ఈ సర్వే నెంబర్లు జరిగిన అవకతవకలు ఎంతో ఇస్తే అర్థమవుతుంది.

**2199లో ఇదే తంతు**

సర్వే నంబర్ 2199లో కూడా ఇదే అవకతవకల తంతు కొనసాగింది.

పట్టాదారులు
2199/1లో గొంటు నాగభూషణమ్మా ,1.58 ఎకరాలు
2199/2 లో గొంటు రామక్క ,1.60 ఎకరాలు
2199/3 లో గొంటు శివమ్మ,1.60 ఎకరాలు
2199/4 లో తాళ్లపాక నారాయణమ్మ, 1.60 ఎకరాలు ఉండగా ఆన్లైన్, అడంగల్లో మాత్రం 4.35 ఎకరాలు వేరే వారి పేరుతో నమోదు చేసి ఉన్నారు.

## ఎవరొచ్చినా మా గోడు పట్టించుకోరా?

**పుల్లంపేట,మేజర్ న్యూస్:** అధికారంలోకి ఎవరు వచ్చినా మా అవస్థలు మాత్రం తీరడం లేదని,మారు మూల ప్రాంతాలకు,ఆఖరకు నాయకుల పొలాలకు కూడా నాణ్యమైన రోడ్లు ఉన్న పరిస్థితులలో ఎన్నో ఏళ్లుగా దారుణమైన రోడ్డు తో బాధ పడుతూ ఎప్పుడు మా రోడ్డు బాగు చేస్తారో, ఎప్పుడు మేము మా గ్రామానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోతామని పుల్లంపేట మండలం కొత్తపల్లి అగ్రహారం వాసులు ఆశగా ఎదురుచూస్తున్నారు. గతంలో టిడిపి హయాంలో రోడ్డు వేసేందుకు సిద్ధం చేస్తే, వైసిపి హయాంలో మొదలుపెట్టి మధ్యలో ఆపేశారు. అందుకు కారణం ఏమైనా ఇప్పుడు తిరిగి టిడిపి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న, చాలా గ్రామాలలో సిమెంట్ రోడ్లు వేస్తూ హంగామా చేస్తున్న మరి కొత్తపల్లి అగ్రహారం రోడ్డుకు మాత్రం ఎందుకు మోక్షం లభించడం లేదు ఎవరికీ అర్థం కాని పరిస్థితి. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవ అన్నట్లు నాయకులు తలుచుకుంటే ఈ రోడ్డుపై ఉన్న ఎటువంటి అడ్డంకులైన తొలగించి రోడ్డు ఏర్పాటు చేయవచ్చు. కానీ గత వైసిపి హయంలో కానీ, నేటి టిడిపి హయంలో కానీ ఆ విధంగా చర్యలు తీసుకోకుండా ఏదో ఒక సాక చూపి ఈ రోడ్డు గురించి ఆలోచించకుండా వదిలేస్తున్నారంటే మరి కొత్తపల్లి అగ్రహారం ప్రజల బాగోగులు, ఓట్లు నాయకులకు అవసరం లేదో లేక కావాలనే ఈ రహదారి నిర్మాణం జరగకుండా అడ్డుకుంటున్నారో అర్థం కాని పరిస్థితిలా ఉంది. గ్రామాలలో అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఊదరగొడుతున్న నాయకులు మరి ఎన్నో ఏళ్లుగా దారుణమైన రోడ్డుతో వృద్ధులు, మహిళలు, పిల్లలు , ప్రజలు ఇబ్బంది పడుతుంటే మరి కొత్తపల్లి అగ్రహారం కి ఆ అభివృద్ధి ఫలాలు అందించాల్సిన అవసరం ఉందో లేదో ఆలోచించుకోవాలి. నాయకుల వద్దకు, అధికారుల వద్దకు తిరిగి తిరిగి గ్రామస్తులు అలసిపోవడం తప్పిస్తే, ఇది రహదారిపై ఎటువంటి పురోగతి కనిపించడం లేదు. మరి రాష్ట్రాన్ని, జిల్లాని, నియోజకవర్గాన్ని పాలించే నాయకులు, అధికారులు ఇప్పటికైనా ఈ రహదారిపై స్పందించి, కొత్తపల్లి అగ్రహారం ప్రజల బాధలను గుర్తించి రోడ్డు నిర్మాణం చేపట్టి కొత్తపల్లి అగ్రహారం గ్రామానికి అభివృద్ధి పలాలు అందిస్తారో లేక కుంటి సాకులు చెప్పి తమకు నచ్చిన చోట , ప్రజలకు అవసరం లేని చోట రహదారులు నిర్మిస్తారో చూడాలి. మొత్తానికి ఏళ్ల తరబడి రహదారి పేరుతో నరక కోపంలో ప్రయాణం చేస్తున్న కొత్తపల్లి అగ్రహారం ప్రజలు మాత్రం నిజంగా దురదృష్టవంతులే.





## తుమ్మల బయలులో ఎకో క్లబ్,,,

**(మొదటి పేజీ తరువాయి)**ఉపాధ్యాయులకు ఫీల్డ్ ట్రిప్ ఏర్పాటు చేయడం జరిగినది. తుమ్మల బయలు రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్న బ్రిటిష్ కాలం నాటి గెస్ట్ హౌస్లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దత్తాత్రేయ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు పెట్టడం జరిగినది ఇందులో గెలుపొందిన విద్యార్థులకు ఫారెస్ట్ అధికారులు బహుమతులు ప్రధాన చేశారు. ఫారెస్ట్ అధికారులు ఫారెస్ట్ లో లభించే మొక్కలు మరియు జంతువులు వాటి సంచారము గురించి తెలియజేసే ట్రాప్ కెమెరాను గురించి వివరించారు. మండల్ విద్యాశాఖ అధికారులైన జి చక్రధర్ రాజు మరియు డి నాగ తిరుమల రావు,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ లీలా శ్రీహరి గారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వత్తలూరు హెడ్మాస్టరు యస్ వెంకట సుబ్బరాజు గారు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
18 ఏప్రిల్ 2025

## షీ సంస్థ ఆధ్వర్యంలో ప్రైవేట్ సంస్థ లోయోగ శ్రీ సర్టిఫికెట్ల ప్రధానం

**కేవి పల్లి మేజర్ న్యూస్:**స్థానిక ప్రైవేట్ విద్యాసంస్థల్లోని గురువారం స్మార్ట్ కిడ్స్‌లో షీ దివ్య యోగ విద్యాలయం వారిచే యోగశ్రీ అవార్డ్స్ బహుకరణలో భాగంగా యోగలో యోగా మాస్టర్ పి.వీ.ఎస్ లక్ష్మి ద్వారా శిక్షణ పొందిన నాలుగు మరియు ఐదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను మరియు మెడల్స్‌ను ప్రధానం చేయడం జరిగింది అని షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పివిఎస్ లక్ష్మి న్యాయ సలహాదారులు డాక్టర్ రాయల్ సుధాకర్ రాయల్ పత్రిక ముఖంగా తెలియజేశారు.ఈ కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు వి.ఎస్.ఎన్ విద్యాసంస్థల అధినేత్రి వడ్లమూడి మాధవి ప్రిన్సిపల్ పగడాల శోభారాణి ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ మరియు మెడల్స్ పంపిణీ చేయడం జరిగినదని షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి మరియు షీ సంస్థ న్యాయ సలహాదారులు డాక్టర్ రాయల సుధాకర్ రాయలు పత్రికాముఖంగా తెలియజేశారు.

**వేసవి యోగ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి:**పీలేరు పరిసర ప్రాంత చిన్నారులకు ముఖ్య గమనిక ఈనెల 25వ తారీఖున స్థానిక షీ దివ్య యోగ విద్యాలయం కోటపల్లి రోడ్డు నందు ప్రారంభమగు వేసవి యోగశిక్షణా కార్యక్రమానికి అందరూ నమోదు చేసుకోవాలని సంస్థ అధ్యక్షులు తెలియజేశారు వేసవి శిక్షణలో చేరు విద్యార్థిని విద్యార్థులు షీ సంస్థ అధ్యక్షురాలు ఫోన్ నెంబర్లను 9948244442 9059676789 సంప్రదించగలరు వారి పిల్లల మనోవికాసానికి వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి సంకల్ప సిద్ధికి ఈ పర్సనాలిటీ డెవలప్మెంట్ క్యాంప్ కార్యక్రమం దోహదపడుతుంది కావున అందరూ గుర్తించి 7 నుండి 15 సంవత్సరాల పిల్లలను చేర్చి వారి బంగారు భవితకు బాటలు వేయగలరు. వేసవియోగ శిక్షణ సమయాలు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు మరియు సాయంకాలం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు నిర్వహించబడునని కోటపల్లి రోడ్డులోని షీ దివ్యయోగ విద్యాలయంనందు ఈ తరగతులు నిర్వహించబడునని తెలియజేశారు

## బత్తిన శశి కుమార్ రెడ్డి కర్మ క్రియలకు హాజరైన వైసిపి నాయకులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:**రైల్వేకోడూరు మండలం స్థానిక రాఘవ రాజపురం కీర్తిశేషులు బత్తిన శశి కుమార్ రెడ్డి కర్మ క్రియలకు వైసీపీ నాయకులు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది . అంతేకాకుండా ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రైల్వేకోడూరు సర్పంచ్ బుడిగి శివయ్య ,కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర,పగడాల పల్లి వైసీపీ ఇన్చార్జ్ బొంపల్లి నాగరాజు, కే శివశంకర్ మొదలగువారు పాల్గొని నివాళులర్పించడం జరిగినది .

## కూలీలకు గిట్టుబాటు కూలి పడేలా పనులు కల్పించాలి

### -డ్వామా పిడి వెంకటరత్నం

**రామాపురం మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు గి ట్టుబాటుకూలీరోజుకు 307 రూపాయలు పడే విధంగా పనులు కల్పించి పనులు చేయాలని డ్వామా పిడి వెంకటరత్నం అన్నారు మండలంలోని హసనాపురం పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో చేస్తున్న పశువుల నీటి తొట్లు పశుగ్రాస పెంపకం హార్టికల్చర్ పనులను గురువారం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు మూడు నెలల నుంచి తమకు డబ్బులు పడలేదని కూలీలు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు డబ్బులు పడని మాట వాస్తవమేనని వారం రోజుల్లో డబ్బులు కూలీల ఖాతాలో జమవుతాయని తెలిపారు రైతులకు కావాల్సిన హార్టికల్చర్ పశువుల నీటితోట్లు పశుగ్రాస పెంపకం పనులను రైతులకు కల్పించడం జరిగిందన్నారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ నెల చివరకి పనులు పూర్తి చేయాలన్నారు ఏపీఓ పెంచలయ్య సమాధానం ఇస్తూ మండలానికి 69 నీటి తొట్లు మంజూరు కాగా ఇప్పటికే 35 నీటి తొట్లు పూర్తి చేశామన్నారు ఆయన వెంట ఏపిడి లక్ష్మీ నరసయ్య ఏపీఓ పెంచలయ్య ఈసి ఓబులేసు టిఏ చంద్రశేఖర్ ఫీల్డ్ అసిస్టెంట్ రవిశంకర్ రెడ్డి పక్కిర్ రెడ్డి అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల అవసరాలకు తగినంత ఇసుకను నిల్వ చేయాలి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తిచేయాలని, ప్రజల అవసరాలకు తగినంత ఇసుకను నిల్వ చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం విజయవాడ ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే మరియు నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కు ల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, డిఆర్ఓ మధుసూదన్ రావులు పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ మాసం లో ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్ అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని చెప్పారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక పథకంలో భాగంగా జిల్లా అవసరాలకు తగినంత ఇసుక నిల్వలను సిద్ధం చేసుకోవాలన్నారు. వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా ఇసుక సేకరణ సాధ్యం కాదు కాబట్టి ఇప్పటినుంచి అవసరమైన మేర ఇసుక నిల్వలను పెంచుకోవాలని ప్రభుత్వం సూచించిందని ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్పోస్టులలో నిఘాను పటిష్టం చేయాలన్నారు. పీఎం కుసుమ్ కార్యక్రమం ద్వారా జిల్లాలో సోలార్ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాల న్నారు. పశువులకు నీటి తొట్టెల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న కూడా ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలపై ప్రజా సానుకూల అవగాహనను పెంచాలి. చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రజలలో తగిన అవగాహన కల్పించి సానుకూల దృక్పథం పెరిగేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన ఎంఎస్ఎమ్ఈల సర్వేను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉద్యం డేటా మరియు ఎంఎస్ఎమ్ఈ డేటా తేడాలు ఉండరాదన్నారు. ఉద్యం పోర్టల్లో ఉన్న అర్హత కలిగిన యూనిట్లు అన్ని ఎం ఎస్ ఎం ఈ సర్వే పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ బిల్లులను వెంటనే చెల్లించండి...

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలో ఉపాధి హామీ పనులు చేసి 11 వారాలు కావస్తున్న ఇంతవరకు బిల్లులు మంజూరు చేయలేదు ఉపాధి కూలీలకు ప్రతి మనిషికి ఉపాధి కల్పించి ప్రతి మనిషికి 700 కూలీ చొప్పున 200 రోజులు పని దినాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాలు డిమాండ్ చేశారు.గురువారం మండలం ఎంపీడీవో ఆఫీస్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అన్నమయ్య జిల్లాలో ఉపాధి హామీ పనులకు కూలీలకుపని కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. పని కల్పించిన కూలీలకు వెంటనే వారి ఖాతాలకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.కూలీలు 11 వారాలు డబ్బులు జమ కాలేదు కూలీలు రెండున్నర నెలపాటు రైతు కూలీ లేక ఉపాధి హామీ డబ్బులు రాక మహిళా సంఘాల గ్రూపులు డబ్బులు కట్టలేక సతవిధాలుగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. ఇప్పుడైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి చేసిన పనికి కూలీ డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తన్న, సుబ్బన్న, నాగమల్లు, శంకరమ్మ, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున,రాము వ్యవసాయ కార్మిక సంఘం నిజాముద్దీన్, కదిరప్ప, ఎల్లప్ప, రమేష్, తదితరులు పాల్గొన్నారు.







## కోర్టు విచారణలో ఉన్న మా భూమికి పట్టాలు ఇవ్వద్దండి...

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్:** మా భూమిని ఇతరులు ఆక్రమించారని ఈ భూ వివాదంపై కోర్టులో విచారణ జరుగుతోందని ఆ భూమికి సంబంధించి ఇతరులకు పట్టాదారు పాస్ బుక్కులు మంజూరు చేయరాదని తాసిల్దార్ హరికుమార్ కు ఇరువురు రైతుల ఫిర్యాదు చేశారు. తంబళ్లపల్లి మండలం దిగువపాలెం పంచాయతీ చింతల రేవుపల్లెకు చెందిన కేరామచంద్ర, కేరామలక్ష్మిలు దిగువపాలెం గ్రామ సర్వేనెంబర్లు 240/5,243/15,243/కే, 243/ఎం,221/1ఎం, 224/2ఎం,260/1,260/ఎం లలో ఉన్న తమ భూమికి కోర్టు తీర్పు వెలువరించే వరకు పాస్బుక్కులు మంజూరు చేయరాదని కోరారు.

## అతివేగంతో అదుపు తప్పి లారీ బోల్తా:

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలో గురువారం చెన్నై,కడప రహదారిలో గుండా లేరు వద్ద అతివేగంతో చెన్నై నుంచి పూణే వెళ్తున్న అదుపు తప్పి లారీ పంట పొలాల్లో తల క్రిందులగా పడిపోయింది.లారీలో డ్రైవర్ ఒక్కడే ఉండడం వల్ల స్వల్ప గాయాలయ్యాయి.ప్రాణాపాయం లేనందువల్ల ఊపిరి పీల్చుకున్నారు.ఈ విషయం గమనించిన స్థానికులు రైల్వేకోడూరు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.డ్రైవర్ నిద్ర మత్తులో ఉన్నాడో లేదా అతివేగమే కారణం అని పోలీసులు భావిస్తున్నారు.



# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

- నిషేధిత మత్తు పదార్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించండి - నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాయచోటి సబ్ డివిజన్ పరిధిలో పోలీసు అధికారులతో గురువారం నాడు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అధ్యక్షతన జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. నేర నిరూపణలకు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి నేర పరిశోధన చేయాలని, అలవాటు పడిన నేరస్తులకు షీట్ తెరవాలని, పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు చేయాలని ఆదేశించారు. క్రికెట్ బెట్టింగ్, జూదం జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మరోసారి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా హెచ్చరించాలని సూచించారు. చైన్ స్నాచింగ్ లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, గతంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడిన నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు, నిషేదిత మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్ధాలపై యువతను, ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిం చేందుకు కృషి చేయాలన్నారు. మిస్సింగ్‌కేసులపెప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీకనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) యం.వెంకటాద్రి , రాయచోటి సబ్ డివిజన్ పరిధిలోని సీఐ లు, ఎస్ఐలు సంబంధిత పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతమైన స్టార్టప్ దిశగా విద్యార్థులకు మార్గదర్శనం

"సక్సెస్‌ఫుల్ ఎంట్రప్రెన్యూర్ డిసిషన్ మేకింగ్ ప్రాసెస్"పై గెస్ట్ లెక్చర్



**రాజంపేట రూరల్,మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య విశ్వవిద్యాల యంలో గురువారం ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్ మెంట్ సెల్ ఇన్నొవేషన్ ఇంక్యుబేషన్ సెంటర్ సంయుక్తంగా, సివిల్ విభాగంతో కలిసి, ఇయర్ 2,3 విద్యుత్, మెకానికల్ మరియు సివిల్ శాఖల విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక గెస్ట్ లెక్చర్‌ను నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య వక్తగా ఇ. రాకేష్ రెడ్డి (ఈఈఇంజినీరింగ్‌కన్‌స్ట్రక్షన్ సర్వీసెస్ ) నుండి హాజరై, "విజయవంతమైన స్టార్టప్ వ్యాపారిని తయారు చేసే నిర్ణయ తీసుకునే ప్రక్రియ" అనే అంశంపై విద్యార్థులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూనేటి పరిశ్రమల్లో అనేక ఉద్యోగాలు ఉన్నప్పటికీ, వాటిని పొందాలంటే విద్యార్థులు ఇంట ర్న్‌షిప్‌లు తప్పనిసరిగా చేయాలి. వారుఇంటర్న్‌షిప్ చేసిన సంస్థలే భవిష్యత్తులో వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించగలవని తెలిపారు. ఉద్యోగ అవకాశాల కోసం విద్యార్థులు కంపెనీల అవసరాలను అర్థం చేసుకుని తమను తాము సిద్ధం చేసుకోవాలి. ఒక విజయవంతమైన ఎంట్రప్రెన్యూర్ కావాలంటే నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఉండాలి. మంచి నిర్ణయాలను తీసుకోవాలంటే పట్టు, ఫోకస్‌చాలాముఖ్యమనివివరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిం చడాన్ని వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి, రిజిస్ట్రార్‌డా. ఎన్. మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్ డా. ఎస్. ఎమ్. వి. నారాయణఅభినందిం చారు. విద్యార్థులకుఉపయుక్తమైన జ్ఞానం అందించేందుకుఇలాంటి కార్యక్ర మాలు ముమ్ము ందుమరింతవిస్తృతంగా నిర్వహించాలన్నారు.



# పోర్డ్ డైరెక్టర్ లలితమ్మకు క్రై అమెరికా గాల-2025కు ఆహ్వానం

- 15 రోజులపాటు అమెరికాలో విస్తృత పర్యటన
- బాలల హక్కుల కోసం తాము చేస్తున్న కార్యక్రమాలను పంచుకుంటాం
- గ్రామాల్లో సేవలందిస్తున్న పోర్డ్ సంస్థకు రెండవసారి ఆహ్వానంపై హర్షం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మకు క్రై అమెరికా సంస్థ నుండి గాల-2025 కార్యక్రమాలకు ఆహ్వానం అందింది. దీనిపై గురువారం ఆమె మాట్లాడుతూ 15 రోజుల పాటు అమెరికాలో ఆరు రాష్ట్రాల్లో జరిగే సమావేశాల్లో పాల్గొన్ని బాలల హక్కుల కోసం తాము చేస్తున్న కార్యక్రమాలను వారితో పంచుకోనున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మదనపల్లి మరియు తంబళ్లపల్లి నియోజకవర్గాల్లో మారుమూల గ్రామాల్లో సేవలు అందిస్తున్న పోర్డ్ సంస్థకు రెండవ సారి ఆహ్వానం రావడంపై లలితమ్మ హర్షం వ్యక్తం చేశారు. బాలల హక్కులు,నిర్బంధ విద్య,బాల కార్మికులు,బాల్య వివాహాల నిర్మూలనపై 2007 నుండి తాము చేస్తున్న కార్యక్రమాలను వారిని వివరించి తద్వారా వారు అందించే సహకారంతో మరింత మందికి ప్రయోజనం చేకూర్చేలా సేవలు అందించ నున్నామని తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో క్రై అమెరికా సంస్థ సహకారంతో పలు సంస్థలు సేవలు అందిస్తున్న రెండవ పర్యాయం తమకు అవకాశంఇవ్వడంపట్లవారికి ధన్యవాదములు తెలి పారు. అలాగే ఈ కార్యక్రమానికి జాతీయ నటి,పద్మ శ్రీ,పద్మ భూషణ్ అవార్డు గ్రహీత షబానా అజ్మి పాల్గొంటున్నారని తెలిపారు. ఈనెల 22 నుండి మేనెల 6వ తేదీ వరకు అమెరికాలో న్యూయార్క్ లోని న్యూ జెర్సీ,ఆస్టిన్, హౌస్టన్, శాండీగో, సీటిల్లె,బయరీ తదితర రాష్ట్రాల్లో జరిగే కార్యక్రమాల్లో తాము బాలల హక్కుల కోసం బాలబాలికలకునిర్బంధ విద్య,బాల కార్మికుల నిర్మూలన కోసం అమలు చేస్తున్న కార్య క్రమాలను అక్కడి వారితో పంచుకోనున్నామన్నారు. ఈ పర్యటన ద్వారా క్రై అమెరికా సంస్థ మద్దతుగా సేవలు అందిస్తున్న వారికి మరింత ప్రోత్సాహం లభించగలదనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# మామిడి తోటల్లో పండు ఈగ నివారణకు చేపట్టవలసిన చర్యలు




**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం వంటి తాటిపల్లి గ్రామంలో గ్రామీణ అవగాహన కార్యక్రమంలో(రాప్) భాగంగా ఈరోజు కే.జయరామిరెడ్డి అనే రైతు పొలంలో మామిడి చెట్లను పరిశీలించిన శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ విశ్వవిద్యాలయం, తిరుపతి విద్యార్థులు పండు ఈగ నివారణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగినది. మామిడి తోటల్లో ముఖ్యంగా ఆశించే పురుగులు ఉదా: మామిడి కాండం తొలిచూపురుగు, టెంక పురుగు, మొదలగు పురుగులను ముందుగా గుర్తించే వీలుగా ఎకరాకుగాను 10 నుండి 12 లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవలెను. పండు ఈగ నివారణ చర్యలు ముఖ్యంగా మామిడి తోటల్లో కోతకు వచ్చే దశలో పండు ఈగ ఆశించి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. 1. ముందుగా రాలినా కూల్లిన పళ్ళను తోటలో నుండి తీసివేయాలి. పండు ఈగ బుట్టలను తోటలో ఏర్పాటు చేసుకోవాలి అందులో మిథైల్ యూజినల్ 2 ఎంఎల్ కార్బో ఫిరాన్ 3 జి. 3 గ్రాములు చొప్పున ఒక లీటర్ నీటికి కలుపుకొని ఈ ద్రావణాన్ని ప్రతి పండు ఈగ బుట్టలో 200 ఎంఎల్‌చొప్పున వేసి ఉంచాలి తద్వారా పండు ఈగ ఉధృతి తగ్గుతుందనితెలియజేశారు. గ్రామీణ అవగాహనపని అనుభవ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు అయిన ప్రవీణ్,పౌలు, అశోక్,అరుణ్, వివేక్, వి.ఏ.ఏ ప్రేమ్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# సర్వేపల్లి రాధాకృష్ణన్‌కి ఘన నివాళులు



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మం డలం దలవాయిపల్లి ప్రాథ మిక పాఠశాలలో నేడు రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రమణ మాట్లాడుతూ రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిలో నుండి అనేక మహోన్నత పదవులు అలంకరించి ఉపాధ్యాయ వృతికే వన్నె తెచ్చారని,మొదటి ఉప రాష్ట్రపతిగా ,రెండవ రాష్ట్ర పతిగా పనిచేసి విద్యావేత్తగా,రాజకీయ వేత్తగా, అధ్యపకునిగా,భారతదేశచరిత్రలో నిలిచి పోయారని వారి సేవలకు గుర్తుగా భారతరత్న ను పొందారని,అలాంటి మహనీయుని అడుగు జాడల్లో నడవడమే మనము వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.

# విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కాకూడదు

జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం

**రాయచోటి ,మేజర్‌న్యూస్:** విద్యార్థులు పరీక్షలలో ఒత్తిడికి గురై మార్కులు తక్కువ వచ్చాయని మానసికంగా కృంగిపోవడం సరికాదని జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం తెలియజేశారు. గురువారం రాయచోటి కస్తూరిబా గాంధీ పాఠశాల నందు పరీక్షలు మార్కులే జీవితమా అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, ఐ ఈ ఆర్ టి కోఆర్డినేటర్ జనార్ధన్, అసిస్టెంట్ జి సి డి ఓ శిరీష, సైకాలజిస్ట్ బాబా ఫక్రుద్దీన్, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ కౌన్సిలర్ షకీలా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో పదవ తరగతి ఫలితాలు రాబోతున్నాయని, మార్కులు, ఫలితాలు, చదువులే జీవితం కాదని, ఒకసారి ఓడిపోయినంత మాత్రాన జీవితం పోయినంత గా ఆలోచించాల్సిన అవసరం లేదని, ఎంతోమంది చదువు లేని వారు, పదవ తరగతి ఫెయిల్ అయిన వారు కూడా ప్రపంచంలోనే గొప్ప పేరు సంపాదించుకున్నారని, కావున ప్రతి ఒక్కరూ చదువు జ్ఞానానికి తప్ప జీవితానికి కాదని, కావున ప్రతిఒక్కరూమానసికఒత్తిడికి లోను కాకుండా, ముందుకు వెళ్లాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాలప్రిన్సిపల్‌లు,విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం

– మాలల పంతం – చంద్రబాబు పాలన అంతం – మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమాల సుదర్శనం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** భారతదేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ వ్యవస్థలను కూల్చడానికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ యమలా సుదర్శనం ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మదనపల్లి పట్టణంలోని స్థానిక గాంధీ రోడ్డులోని మాల మహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యమలా సుదర్శనం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏకపక్ష ధోరణి వ్యవహరించడం బాధాకరమైన విషయమన్నారు. చంద్రబాబు నాయుడు ఒకే కులానికి మద్దతు ఇవ్వడం చాలా బాధాకరం,అందులో భాగంగానే స్థానిక ఎన్నికల్లో మాలల పంతం చంద్రబాబు అంతం నినాదంతో టిడిపి అభ్యర్థులను ఓడిస్తామని ఆయన హెచ్చరించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో ఉన్న కులాలకు అను గుణంగా రాజ్యాంగం నిర్మించి పాలకుల చేతుల్లో పెట్టడం జరిగింద న్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారత రాజ్యాంగాన్ని అనేక దేశాలలో గౌరవిస్తున్న ఒక భారతదేశంలో మాత్రం అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పడేవిధంగా చట్టాలను అమలు చేయడానికి తొందర పడు తున్నారని ఆయన మండిపడ్డారు. 2024 ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్ర చూడ్ ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పు ఆర్టికల్ 341కు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ నందు మాలలు 90 లక్షలు పైచిలుకు ఉన్నారని ఏ పాటి నిష్పత్తినిచ్చారో మాలలు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రూపు1 రెల్లి వాటి 12 ఉప కులాలకు ఒక శాతం,గ్రూప్ 2మాదిగ ఉపకళాలకు 18కు 6.5 శాతం,గ్రూప్ 3 మాల 29 ఉప కులాలకు 7.5 శాతంగా విభజించడం జరిగింద న్నారు. ఇది ఏ పాటి విభజన,పాలకుల వక్రబుద్ధికి ఇది నిదర్శనమ న్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యమాల చంద్రయ్య,గుండా మనోహర్,వీరనాల మాణిక్యం,ఎలక్ట్రిషన్ మోహన్, పలమనేరుజయశంకర్,గంగరాజు,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణతో ఇరువర్గాలకు సంక్షేమం




పంతగాని నరసింహ ప్రసాద్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మాల మాదిగలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు. గురువారం కోడూరులోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మాదిగలు వెనకబడిన విషయాన్ని విశ్లేషించి రాజీవ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఎస్సీలు మూడు భాగాలుగా ఒకటి రెల్లి, రెండు మాదిగ, మూడు మాల భాగాలుగా 20 11 సంవత్సరం ప్రకారం రాష్ట్రంలో ఎవరి జనాభా ఎంత ఉందో తెలుసుకొని వర్గీకరణ 20 26 జిల్లాల యూనిట్ గా జనాభా సేకరణతో కలిసి ముందుకు వెళ్లే విధంగా రోస్టర్ విధానాన్ని అమలుచేయడంజరుగుతున్నదని అందులో రేల్లి ఒక శాతం మాదిగకు ఏడు శాతం, మాలలకు 8 శాతం కేటాయిం చడం జరిగిందని రెండు కులాలు సానుకూలంగా అభివృద్ధిలో ముందుకు సాగాలని పంతగాని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు కులాలనుఅభివృద్ధిపదంలోనడిపించాలనితపనతోవర్గీకరణ మొదలైం దని ఆయన అన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ అనేదాన్ని లేకుండా చేశారని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీలకు అభివృద్ధి చేయా లనే ఉద్దేశంతో వెంటనే ఎస్సీ కార్పొరేషన్ను ఏర్పాటు చేసి అభివృద్ధి పలాలలో భాగస్వాములు అవ్వాలని దళితుల అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి కావాలని పంతగాని నరసింహ ప్రసాద్ విలేకరులకు వివరించారు.

# పరీక్షలు, మార్కులే జీవితమా?

విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి




**మదనపల్లి,మేజర్‌న్యూస్ :** గురువారం ఉదయం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మదనపల్లి డివిజన్లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ విద్యార్థినులు, వారి తల్లిదండ్రులకు సమగ్ర శిక్ష ఆధ్వర్యం లో అన్నమయ్య జిల్లా జిసిడిఓ మధుమతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో.. పరీక్షలు మార్కులే జీవితమా? అనే అంశం పై కౌన్సి లింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రాధిక మాట్లాడుతూ సచిన్ టెండూల్కర్ పదవ తరగతి ఫెయిల్ అయినప్పటికీ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన క్రికెటర్ అయ్యారని, థామస్ ఆల్వా ఎడిషన్ పరిశోధనలు చేసినప్పుడు అనేకసార్లు విఫలమైనప్పటికీ పట్టువదలకుండా, ఆత్మబలంతో విజయం సాధించారని అన్నారు. ఇటీవలి కాలంలో పరీక్షలలో మార్కులు తక్కువ వచ్చాయని, ఉత్తీర్ణత సాధించలేదన్న వివిధ కారణాలతో కొంతమంది విద్యార్థులు ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అది చాలా తప్పు అని అన్నారు. పరీక్షలలో ఉత్తీర్ణత సాధించలేకపోవడం లేదా తక్కువ మార్కులు వచ్చినా మరింత ఆత్మవిశ్వాసంతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాలే విద్యార్థుల అంతిమ లక్ష్యం కారాదని, విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళితే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, పోలీస్ అధికారి రామమూర్తి అన్నారు. ప్రభుత్వం బాలికాభివృద్ధి కోసం పాఠశాలలు, కళాశాలలు అందు బాటులోకి తీసుకురావడం జరిగిందని, అలాగే వారి సర్వతో ముఖాభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను రూపొందిస్తుందన్నారు. వీటన్నింటిని సద్వినియోగం చేసుకొని కేజీబీవీ విద్యార్థినులు ముందుకు వెళ్లాలన్నారు. త్వరలోనే పదో తరగతి పరీక్షా ఫలితాలు వెల్లడి కానున్నాయని,వాటి ఫలితాలు ఎలా ఉన్నా విద్యార్థులు అధైర్య పడకుండా ముందుకెళ్లాలన్నారు. డాక్టర్ గౌతమి సైకియాట్రిక్ సోషల్ వర్కర్ మాట్లాడుతూ ఒకవేళ పరీక్షలలో తప్పినా, మార్కులు తక్కువ వచ్చినా అధైర్య పడకూడదన్నారు. చరిత్రలో చూస్తే అనేకమంది ఉన్నత స్థానాలను అధిరోహించిన వారు కూడా తమ జీవితంలో అనేక ఆటుపోట్లు చవిచూసి, వాటిని అధిగమించి ఉన్నత స్థానాలకు చేరుకున్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు అందరూ ఉన్నతమైన లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ లలో ఉత్తీర్ణత సాధించని వారికోసం ప్రభుత్వం మళ్లీ తరగతులను నిర్వహిస్తోందన్నారు. ఫోర్డ్ సంస్థ సభ్యులు సుభాషిని గారు ప్రణాళిక బద్ధంగా చదివితే వైఫల్యాలు రావని ఫలితాలు ఎలా ఉన్నా మనోబలంతో ముందుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష పూర్వ సెక్టోరల్ ఆఫీసర్ పఠాన్ మహమ్మద్ ఖాన్, డివిజన్ పరిధిలోని కేజీ బీవీ ప్రిన్సిపాల్ లు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీ బీసీ కమిటీ సభ్యురాలు చామంతుల మల్లికకి ఘనసన్మానం

– హాజరైన రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణానికి చెందిన జనసేన పార్టీ మహిళా నాయకురాలు చామంతుల మల్లిక ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ నేపథ్యం లో గురువారం జనసేన పార్టీ రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట కళ్యాణ్, యువనాయకులు నరేంద్ర కుమార్, వినయ్, గుణ,అజయ్,నగేష్ తదితరులు దుశ్శాలుతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి చామంతుల మల్లిక విశేష కృషి చేశారన్నారు. మల్లిక సేవలనుగుర్తించిరాష్ట్రబీసీ కమిటీ సభ్యులుగా నియమించడం శుభపరిణామ మన్నారు. ఎంపిక చేసిన ఆర్.కృష్ణయ్యకు, సహక రించినఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,పార్టీ ప్రముఖులకుకృతజ్ఞతలుతెలియజేస్తున్నా మ న్నారు. బీసీలఅభ్యున్నతికి చామంతుల మల్లిక కృషి చేస్తారని,బీసీ కమిటీ మెంబర్ పదవికి వన్నెతీసుకొస్తారనికొనియాడారు. ఆ భగవం తుడిఆశీస్సులతోభవిష్యత్తులో మరిన్ని ఉన్న తపదవులుఅలంకరించాలని ఆకాంక్షించారు.

# ప్రతిష్టాత్మక ఏపీ హజ్ కమిటీ సభ్యుడిగా పఠాన్ ఖాదర్ ఖాన్

– ఎమ్మెల్యే జహాచే ఘనసన్మానం,శుభాకాంక్షలు వెల్లువ




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రతిష్టాత్మక ఏపీ హజ్ కమిటీ సభ్యుడిగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి మైనార్టీ సీనియర్ నాయ కులు,తాజ్ హోటల్ అధినేత పఠాన్ ఖాదర్ ఖాన్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషాతెలుగుదేశంపార్టీనాయకులు కార్య కర్తలు పఠాన్ ఖాదర్ ఖాన్‌ని శాలు వాలు, పూలమాలలతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీకి పఠాన్ ఖాదర్ ఖాన్ అలుపెరుగని కృషి చేశారన్నారు. ఆయన చేసిన సేవలకు ప్రతిఫలం లభిం చింద న్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో భవి ష్యత్తులో మరిన్ని అలంకరించాలని ఆకాంక్షిం చారు. అనంతరం పఠాన్ ఖాదర్ ఖాన్ మాటా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఆశీస్సులు,ఎమ్మెల్యే షాజ హాన్ బాషా సహకారంతో హజ్ కమిటీ సభ్యులుగా ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు,ఐటీ మంత్రి నారా లోకేష్ బాబు, ఎమ్మెల్యే షాజహాన్ బాషాల సహ కారంతో ఎక్కువమందిని హజ్ యాత్రకు పంపేందుకు కృషి చేస్తానన్నారు. తనకు ఈ పదవి రావ డానికి సహకరించిన టిడిపి నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలి యజేస్తున్నానన్నారు. టిడిపియువ నాయకుడు జునైద్ అక్బరి, టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, సీనియర్ నాయకులు ఆర్.జె. వెంకటేష్, పచ్చి పాలరామకృష్ణ ఆచారి, టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, రాటకొండ శ్రీనివా సులునాయుడు, షంషీర్, నాగూర్ వలి,నవీన్ చౌదరి, సహదేవ నాయు డు, పూల మురళి, జెసిబి మధుసూదన్ రెడ్డి, జెసీబీవేణు, బాల మణిశేఖర్,నాదెళ్ల శివన్న, జీవినాయుడు, వేల్పులవెంకటేష్,పూలకుంట్లహరిబాబు, రా జేష్,మంజునాథ్,శివకృష్ణ,శివ పాల్గొన్నారు.

# శీతల గంగమ్మకు ప్రత్యేక పూజలు

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని మాధవరం, 1 పార్వతీపురం గ్రామంలో వెలసిన శీతల గంగమ్మ అమ్మవారికి గురువారం ఆ ప్రాంత మహిళలు అమ్మ వారికి బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పూజారి రంగమ్మ గురువారం మాట్లాడుతూ ప్రతి ఏటా ఏప్రిల్ మాసంలో గ్రామ మహిళలు అమ్మవారికి 4 వారాలు బోనాలు సమర్పిస్తారని గ్రామంలో సకాలంలో వర్షాలు పడి రైతుల పంటలు సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రతి ఒక్కరికి అమ్మవారి అనుగ్రహం ఉండాలని అన్నారు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు




సూర్య
www.suryaa.com
శుక్రవారం
18 ఏప్రిల్ 2025

# పంచాయతీ నూతన కమిటీ ఏర్పాటు






**పీలేరు మేజర్‌న్యూస్** : పీలేరు పంచాయతీ కార్యాలయంలో గురువారం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలు ఏకగ్రీవంగాఎన్నుకోవడంజరిగింది ముఖ్యంగా గౌరవ అధ్యక్షులుగా బివి. రమణ, ప్రధానకార్యదర్శిఆర్.ఓబులయ్య, కోశాధికారిగా బి. నాగార్జున, గౌరవ సలహాదారులు షేక్ మస్తాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని. ఈ సందర్భంగా అధ్యక్షులు బివి రమణ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో పనిచేసే కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని, వాటిని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, అసంఘటిత కార్మికులను చిన్నచూపు చూస్తే సహించబమని . కార్మికులకు రావాల్సిన జీతాలు, టిఏలు, డిఏలు, సిపిఎఫ్, ఇ యస్ ఐ వీటన్నిటినీ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి అందరికీ న్యాయం చేస్తానని ,ఉద్యోగ భద్రత కల్పిస్తాం అని ఆయన తెలిపారు .

# నేడు గంగమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలం రాయవరం గ్రామపంచాయతీ కుదుం వాండ్లపల్లిలో అనంతపురం గంగమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టలో భాగంగా గురువారం రోజు ప్రత్యేక పూజలు హెూమం నిర్వ హించారు. నేడు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా వేదమంత్రాలు నడుమ, మంగళ వాయిద్యాలుతో జరుగు తుందని ఆలయం నిర్వాకులు తెలిపారు.

# దాసరి జయచంద్ర ఆర్‌సిపిఐ అన్నమయ్య జిల్లా కమిటీ కార్యదర్శిగా ఎన్నిక

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఆర్‌సిపిఐ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలో నూతన ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు.ఆర్‌సిపిఐ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీరంబాలసతీష్‌అధ్యక్షతన అన్నమయ్య జిల్లా కోడూరు గ్రామంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అన్నమయ్య జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శిగా జయచంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జయచంద్ర మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రజా సమస్యలను పోరాట రూపంలో తీసుకెళ్లిప్రజాసమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని భవిష్యత్తులో పార్టీని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బి బాలకృష్ణ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 22 23 24 కదిరిలో జరిగే రాష్ట్ర పార్టీ మహాసభలుజయప్రదంచేయాలని పిలుపునిచ్చారు,జిల్లాకమిటీసభ్యులు,పి సుబ్బరాయుడు పెంచలయ్య, రమణయ్య, గంగయ్య, అల్లావుద్దీన్,జయమ్మ,సుబ్బమ్మ,సుబ్బ రత్నమ్మ,నిర్మల,ఫాతిమా,ఈశ్వరమ్మ పాల్గొన్నారు.




# భవిష్యత్తులో ప్రతి రైతుకు పండ్ల తోటలతో మహర్దశ : ఏవో థామస్ రాజా



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండలంలోని ప్రతి రైతుకు భవిష్యత్తులో పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ఉపాధి హామీ ద్వారా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఈ అవకాశంతో పండ్లతోటలు పెంపకంతో రైతులకు మహర్దశ పట్టనున్నట్లు ఏవో థామస్ రాజా తెలిపారు. గురువారం ఆయన ఉపాధి హామీ సిబ్బందితో జరిగిన సమీక్షలో ఏపీఓ అంజనప్ప మాట్లాడుతూ మండలంలో ఓ రైతు కుటుంబానికి ఉపాధి హామీ ద్వారా పండ్ల తోటల పెంపకానికి సబ్సిడీతో మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని అదేవిధంగా ఐదు ఎకరాలు పైబడిన రైతులకు హార్టికల్చర్ ద్వారా సబ్సిడీ అందుతుందన్నారు. ఈ పండ్ల మొక్కల పెంపకానికి మొత్తం 24 రకాల మొక్కలు నాటడం, సంరక్షణ చేసుకోవాలన్నారు. ఉపాధి సిబ్బందితోపాటు హార్టికల్చర్, అగ్రికల్చర్, సిరికల్చర్ అధికారులు మండలంలో ఈ నెలాఖరులోగా రైతుల భూముల సర్వే నిర్వహించి రైతులకు పండ్ల తోటల పెంపకం పై అవగాహన కల్పించాలని సూచించారు. తక్కువ నీటితో పండ్ల తోటల పెంపకంపై రైతులు దృష్టి సారించి అధిక దిగుబడులు తో భవిష్యత్తు బంగారు బాట చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో ఈసీ మహేష్, టి ఏ లు సుజాత, పుష్పకుమారి, బాలగంగాధర్, భూదేవి, మండలంలోని క్షేత్ర సహాయకులు, హార్టికల్చర్, అగ్రికల్చర్, సిరికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన తెట్టు శ్రీపాలేటి గంగమ్మ తిరుణాల

**- నేడు రాత్రి తిరుణాల,30 చాందినీ బండ్లు - ఆలయ ధర్మకర్త పూజారి ఆంజి వెల్లడి**




**కురబలకోట,మేజర్ న్యూస్ :** కురబలకోట మండలం,తెట్టు గ్రామం నందు వెలసిన శ్రీపాలేటి గంగమ్మ తల్లి జాతర మహెూత్సవం 16వ తేదీ సాయంత్రం 6 గంటలకు మొదలై 17వ తేదీ అమ్మవారికి భక్తులు,భక్తి శ్రద్ధలతో బాణాలు సమర్పించి వారి కోరికలు నెరవేరినందుగాను పొట్టేలు బలిచ్చి వారి భక్తిని చాటుకున్నారు.అమ్మవారు చాలా శక్తివంతమైనవారు,ఎవరైనా తన భక్తులు కోరికలు కోరితే ఆ కోరికలు అన్నిటిని తీర్చే గ్రామ దేవతగా వెలసింది.అమ్మవారి టెంపుల్ ప్రతి సంవత్సరం అంచలంచలుగా అభివృద్ధి చేస్తూ పూజారి వారి కుటుంబ సభ్యులందరినీ ఏకతాటిపై నిలబెట్టి శ్రీపాలేటి గంగమ్మ దేవస్థానమును పూజారి అంజి ధర్మకర్తగా వ్యవహరిస్తూ అన్ని కార్యక్రమాలను సజావుగా నడిపిస్తున్నాడు.ఇప్పుడు ఈ జాతర సుమారుగా 10 పంచాయతీలు కలిపి జరుపుకొనుచున్నవి.శుక్రవారం రాత్రి సుమారుగా 30 పైన చాందిని బండ్లు వస్తున్నట్లు పూజారి అంజి తెలియజేశారు.జాతర సజావుగా జరుగుటకు పోలిపోలీస్ శాఖ ,విద్యుత్ శాఖ,రెవెన్యూ శాఖ,పంచాయితీ శాఖ మరియు కురబలకోట మండల డెవలప్మెంట్ అథారిటీ శాఖల అందరిని సమన్వయం చేసి వీరందరూఆధ్వర్యంలోజాతరజరుపుటకుసన్నాహాలుచేశారు. అమ్మవారిని భక్తులందరూ దర్శించుకోవాలని మరియు అమ్మవారి కృపా కటాక్షాలుఅందరూపొందాలనిపూజారిఅంజిపిలుపునిచ్చారు. అదేవిధంగాఅమ్మవారిగుడి దగ్గర గురువారం,శుక్రవారం,శనివారం ఈ మూడు రోజులు భక్తులందరికీ భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు.

# యంగ్ ఇండియా ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో రేపు ఉచిత వైద్య శిబిరం



**బి.కొత్తకోట, మేజర్ న్యూస్** : ఈనెల 19 అనగా రేపు (శనివారం) వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో యంగ్ ఇండియా ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో పెద్దతిప్పసముద్రం, ఆర్టీసీ బస్టాండ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్,దీర్ఘకాలిక కీళ్లు మరియు ఎముకల నొప్పితో బాధపడుతున్న వారికి వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని ప్రముఖ వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించబడునున్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ఆయుష్మాన్ భారత్ పథకాల ద్వారా ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించబడు నున్నారు. ముఖ్యంగా ఈసీజీ,ఎకో,ముందస్తుగా క్యాన్సర్ వ్యాధిని గుర్తించేందుకు పాప్ సీమర్ టెస్ట్ తదితర పరీక్షలు ఉచితంగా చేయబడునన్నారు.ఈ అవకాశాన్ని నియోజకవర్గం ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మరిన్ని వివరాలకు ఆర్గనైజర్లు ఎలిగెంట్ హెయిర్ అండ్ బ్యూటీ సెలూన్ (అంగళ్లు) 9390262059,మమత శారీ సెంటర్ (పీటీఎం) 9110712823 మరియు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ 9916073322 అనే మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# నా రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకపోతున్నారు

**- బ్యానర్లు,ప్లెక్సీల ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు - టిడిపి బీసీ సెల్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ వెల్లడి**




**కురబలకోట,మేజర్ న్యూస్ :** నా రాజకీయ ఎదుగుదలను ఓర్చుకోలేకపోతున్నారని టిడిపి బీసీ సెల్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు.ఇటీవల జిల్లా ఇంఛార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తంబళ్లపల్లె నియోజకవర్గం ఆరు మండలాల టిడిపి నాయకులు,కార్యకర్తలతో ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్ నందు సమావేశం నిర్వహించారు.ఈ నేపథ్యంలో అంగళ్లు నుండి కాండ్లమడుగు క్రాస్ వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీ మంత్రి నారా లోకేష్,మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి,మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఫోటోలతో కూడిన స్వాగత బ్యానర్లు, ప్లెక్సీలనిపి.సురేంద్ర యాదవ్ ఏర్పాటు చేయించారు.అయితే కొందరు గుర్తు తెలియని దుండగులు బ్యానర్లు,ప్లెక్సీలని ధ్వంసం చేశారు.దీనిపై ఆయన ముదివేడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ వేలాది రూపాయలు ఖర్చుపెట్టి బ్యానర్లు,పెక్సీలను ఏర్పాటు చేస్తే జీర్ణించుకోలేని కొందరు పూర్తిగా ధ్వంసం చేయడం బాధాకరమన్నారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో దాడులు,కేసులనుసమర్ధవంతంగాఎదుర్కొన్నామన్నారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, తంబళ్లపల్లి నియోజకవర్గంలోకొందరు టిడిపి నాయకులు వైసిపి నాయకులతో మిలాకత్ అయి సొంత పార్టీ నాయకులనే వేధింపులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా ఇంఛార్జ్ మంత్రి పర్యటనలో భాగంగా హార్సిలీ హిల్స్ నందు జరిగిన సంఘటనలపై సీఎం చంద్రబాబు సీరియసుగా ఉన్నారన్నారు.పార్టీ కోసం నిరంతరం కష్టపడిపనిచేసినసీనియర్ నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత లభించకపోవడంతో మనోవేదనకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై పార్టీ అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించి పరిస్థితులను చక్కదిద్దాలని విజ్ఞప్తి చేశారు.

## మిట్స్‌లో ఘనంగా సీటా - 2025 జాతీయస్థాయి సింపోజియం

- ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ ఇంజనీర్ రూపేష్ కుమార్






**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్‌ఆఫ్‌టెక్నాలజీఅండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ విభాగము వారు అమెరికన్ సొసైటీ సివిల్ ఇంజనీర్స్ (ఏ.ఎస్.సీ.ఈ) మిట్స్ స్టూడెంట్స్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం సీటా - 2025ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రూపేష్ కుమార్,మున్సిపల్ ఇంజనీర్, మదనపల్లె పాల్గొన్నారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞాన రంగంలో సివిల్ ఇంజనీరింగ్ యొక్క పాత్ర ఎనలేనిదని,మౌలిక సదుపాయాల అభివృద్ధికి,శాస్త్రీయంగా రూపకల్పన చేయబడిన నిర్మాణాలు, వంతెనలు, రహదారులు,నీటి పారుదల వ్యవస్థలు,పట్టణ ప్రణాళిక - ఇవన్నీ సివిల్ ఇంజనీరింగ్ రంగానికి చెందినవ న్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సివిల్ ఇంజనీర్లు భవిష్యత్తు అవసరాలను తీర్చగల మౌలిక నిర్మాణాలను రూపొందిస్తున్నారని,డిజిటల్ టెక్నాలజీ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ,బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ (బీఐఎం) వంటి నూతన సాంకేతికతలు సివిల్ ఇంజనీరింగ్ రంగాన్ని మరింత సమర్థవంతంగా మార్చాయన్నారు. నగరాల పునర్నిర్మాణం, పర్యావరణ పరిరక్షణ, సురక్షితమైన గృహ నిర్మాణం వంటి అవసరాలకి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరిష్కారాలను అందించడంలో సివిల్ ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అనంతరం కళాశాల పి.జి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కల్పనా మాట్లాడుతూ ఈ జాతీయస్థాయి సాంకేతిక సింపోజియంకు దేశం నలుమూలల నుంచి సుమారు 150 మంది విద్యార్థులు టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్సపో,ఆటో క్యాడ్ డ్రాయింగ్ వెబ్ డిజైనింగ్ ఈవెంట్లలో పాల్గొనడానికి వచ్చారన్నారు. విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్ మాట్లాడుతూఈకార్యక్రమంనినిర్వహించడానికిప్రోత్సహించిన కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు

- రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తుకు అవకాశం



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు మండలంలోని డ్వామా ఆఫీస్ నందు ఉద్యాన శాఖ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2025 - 26 సంవత్సరానికి కొత్తగా పండ్ల తోటల పెంపకం కోసము అర్హులైన రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణ గురించి రైతుసేవకేంద్రంసిబ్బందికి, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివశంకర్‌మాట్లాడుతూ వ్యవసా య,ఉద్యాన సహాయకులు , ఫీల్డ్ అసిస్టెంట్లు రైతు సేవ కేంద్రం పరిధిలో కొత్తగా మామిడి, జామ, నిమ్మ, దానిమ్మ, బత్తాయి, నేరేడు, ఉసిరి, డ్రాగన్ ఫ్రూట్, అంజూర, చింత, పనస , అవకాడో, వంటి పండ్ల తోటల పెంపకానికి రాయితీ కోసం అర్హులైన రైతులను గుర్తించి, వారి నుంచి దరఖాస్తులు స్వీకరిం చవలసిందిగా తెలియజేశారు. పీలేరు ఉద్యానధికారి సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ జాబ్ కార్డు లేకుండా భూమి, నీటి వసతి కలిగిన రైతులు నూతనంగా పండ్ల తోటల పెంపకానికి ఉద్యాన శాఖ ద్వారా మొదటి మూడు సంవత్సరాలకు 40% సబ్సిడీ ఉంటుంది అని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాల్సిన తెలిపారు. ఏపీఓ అశోక్ రెడ్డి పండ్ల పెంపకంతో పాటు, పూలు పెంపకానికి, గడ్డి పెంపకానికి రాయితీ ఉంటుందని అర్హులైన రైతులు రైతు సేవ కేంద్రాలద్వారా నమోదు చేసుకో వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ,ఉద్యాన, క్షేత్ర సహాయకులు, పాల్గొన్నారు.

## తిరుమల పవిత్రతను దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదు

- భూమన కరుణాకర్ రెడ్డి చరిత్ర ప్రజలందరికీ తెలుసు - టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పదిరోజుల క్రితం తిరుపతి మాజీ శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి ఎస్.వి గోశాల నందు ఆవులు మృతి చెందాయని ఆరోపణలు చేసిన నేపథ్యంలో గురువారం ఉమ్మడి చిత్తూరు జిల్లాల కూటమి ఎమ్మెల్యేలు ఎస్.వి.గోశాలను సందర్శించి కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవాన్ని తేల్చేశారని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వయాన కూటమి ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్ రెడ్డిని గోశాలకు రమ్మని సవాలు విసరగా వైసీపీ తిరుపతి ఎంపీ గురుమూర్తి స్వేచ్ఛగా అక్కడికి వచ్చారని,కరుణాకర్ రెడ్డి పలాయనం చిత్తగించారన్నారు. దీంతో కరుణాకర్ రెడ్డి ఆడిన నాటకం బట్టబయలైందన్నారు. ఆయన వ్యవహార శైలి మొదటినుంచి వివాదాస్పదమేన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాల ఆర్.ఎస్.యు అధ్యక్షులుగా ఉన్నప్పుడు నరసింహ స్వామి విగ్రహాన్ని బండరాయితో పోల్చడం,చెప్పులతో కొడితే ఏమవుతుందని వ్యాఖ్యలు చేయడం ఆయన తీరుకు నిదర్శనమన్నారు. అనంతర కాలంలో తొండ ముదిరి ఊసరవెల్లి అయిన చందంగా రాజకీయాల్లో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.యస్.రాజశేఖర్ రెడ్డికి దగ్గరై కోట్లకు పడగలెత్తారన్నారు. టిటిడి చైర్మనుగా ఉన్నప్పుడు అంతులేని అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. తుని రైలు ప్రమాదం ఘటనలో ఆయన ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. ఇప్పటికైనా కరుణాకర్ రెడ్డి వాస్తవాలు గ్రహించాలని,హిందువులకు క్షమాపణ చెప్పాలని, మరోసారి టిటిడి పవిత్రతకు దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు రాజన్న పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లో సబ్సిడీ లోన్ కొరకు దరఖాస్తులకు ఆహ్వానం

ఎంపీడీవో సుధాకర్ రెడ్డి



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల పరిధిలోని ఎస్సీ షెడ్యూల్ కులాలకు చెందిన వారు ఎస్సీ కార్పొరేషన్ నందు సబ్సిడీ లోన్ కొరకు https://apob-mms.apcfss.in వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఈ దరఖాస్తు చివరి తేదీ మే 10 లోపల అప్లై చేసుకోవచ్చని జిల్లా షెడ్యూల్ కులాల సేవా సంఘం లిమిటెడ్ అన్నమయ్య జిల్లా వారు తెలియజేసినట్లు సుండుపల్లి ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తెలిపారు. చేసుకోవడానికి అర్హత కలిగిన 21వ సంవత్సరం నుంచి 45 సంవత్సరాలు లోపు వయసు కలిగిన లబ్ధిదారులు ఆధార్ కార్డు రేషన్ కార్డు ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రము, విద్యా అర్హత కలిగిన సర్టిఫికెట్స్ ల ను తయారు చేసుకుని పై న కనపరిచిన వెబ్సైట్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## తలసీమియా వ్యాధిగ్రస్తుడుకి ఎంపీ మిథున్ రెడ్డి బాసట

- పీఎం నేషనల్ రిలీఫ్ ఫండ్ నుండి రూ.3 లక్షలు మంజూరు - వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హర్షం




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి సహకారంతో మదనపల్లె పట్టణం,నీరుగుట్టువారిపల్లికి చెందిన తలసేమియా వ్యాధిగ్రస్తుడు చరణ్ కు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి కింద రూ.3 లక్షలు మంజూరు చేయబడిందని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో చరణ్ తాత,నానమ్మలకు రూ.మూడు లక్షల రూపాయలు మంజూరైనట్లు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి సహకారంతో రూ.3 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు. మిథున్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. మదనపల్లె టౌన్ నీరుగుట్టువారిపల్లిలో నివాసం వుండే గీతాంజలి,హరిబాబు దంపతుల కుమారుడు చరణ్ తమసేమియా వ్యాధితో బాధపడుతున్నారు. బెంగుళూరులోని భగవాన్ మహవీర్ జైన్ హాస్పిటల్‌లో చరణ్ కు చికిత్స అందిస్తున్నారన్నారు. చరణ్ చికిత్స కోసం రూ.14 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని హాస్పిటల్ వారు తెలియజేశారు. పేద కుటుంబానికి చెందిన చరణ్ తల్లిదండ్రులకు చికిత్స చేయించే స్తోమత లేకపోవడంతో దాతల సాయం కోరారు. రాజంపేట పార్లమెంటు సభ్యుడు మిథున్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో ఆయన స్పందించి ప్రధానమంత్రి నేషనల్ రిలీఫ్ ఫండ్ కింద రూ.3 లక్షలు మంజూరు చేయించారన్నారు. ఈ మొత్తం చరణ్ చికిత్స పొందుతున్న బెంగుళూరులోని భగవాన్ మహవీర్ జైన్ హాస్పిటల్ కు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి నిధులు జమ చేశారన్నారు. చరణ్ వైద్యానికి సంబంధించి మరింత సాయం చేయడానికి రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని నిస్సార్ అహమ్మద్ తెలిపారు. ఈ మొత్తం మంజూరు పట్ల మిథున్ రెడ్డికి చరణ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,కొత్తపల్లి మహేష్ బాబు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ బిల్లులను వెంటనే చెల్లించండి




**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలో ఉపాధి హామీ పనులు చేసి 11 వారాలు కావస్తున్న ఇంతవరకు బిల్లులు మంజూరు చేయలేదు ఉపాధి కూలీలకు ప్రతి మనిషికి ఉపాధి కల్పించి ప్రతి మనిషికి 700 కూలీ చొప్పున 200 రోజులు పని దినాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాలు డిమాండ్ చేశారు.గురువారం మండలం ఎంపీడీవో ఆఫీస్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అన్నమయ్య జిల్లాలో ఉపాధి హామీ పనులకు కూలీలకుపని కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. పని కల్పించిన కూలీలకు వెంటనే వారి ఖాతాలకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.కూలీలు 11 వారాలు డబ్బులు జమ కాలేదు కూలీలు రెండున్నర నెలపాటు రైతు కూలీ లేక ఉపాధి హామీ డబ్బులు రాక మహిళా సంఘాల గ్రూపులు డబ్బులు కట్టలేక సతవిధాలుగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. ఇప్పుడైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి చేసిన పనికి కూలీ డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తన్న, సుబ్బన్న, నాగమల్లు, శంకరమ్మ, రైతు సంఘంనియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, రాము వ్యవసాయ కార్మిక సంఘం నిజాముద్దీన్,కదిరప్ప,ఎల్లప్ప, రమేష్, పాల్గొన్నారు

# అతివేగంతో అదుపు తప్పి లారీ బోల్తా



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో గురువారం చెన్నై, కడప రహదారిలో గుండా లేరు వద్ద అతివేగంతో చెన్నై నుంచి పూణే వెళ్తున్న అదుపు తప్పి లారీ పంట పొలాల్లో తల క్రిందులగాపడిపోయింది.లారీలోడ్రైవర్ ఒక్కడే ఉండడం వల్ల స్వల్ప గాయాల య్యాయి. ప్రాణాపాయం లేనందువల్ల ఊపిరి పీల్చుకున్నారు.ఈ విషయం గమనించిన స్థానికులు రైల్వే కోడూరు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.డ్రైవర్ నిద్ర మత్తులో ఉన్నాడో లేదా అతివేగమే కారణం అని పోలీసులు భావిస్తున్నారు.

# కోర్టు విచారణలో ఉన్న మా భూమికి పట్టాలు ఇవ్వద్దండి

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** మా భూమిని ఇతరులు ఆక్రమించారని ఈ భూ వివాదంపై కోర్టులోవిచారణ జరుగుతోందని ఆ భూమికి సంబంధించి ఇతరులకు పట్టాదారు పాస్ బుక్కులు మంజూరు చేయరాదని తాసిల్దార్ హరికుమార్ కు ఇరువురు రైతుల ఫిర్యాదు చేశారు. తంబళ్లపల్లి మండలం దిగువ పాలెంపంచాయతీచింతలరేవుపల్లె కు చెందినకేరామచంద్ర,కేరామలక్ష్మిలు దిగువ పాలెంగ్రామసర్వేనెంబర్లు 240/5, 243/15, 243/కే,243/ఎం, 221/1ఎం, 224/2ఎం, 260/1,260/ఎం లలో ఉన్న తమ భూమికి కోర్టు తీర్పు వెలువరించే వరకు పాస్బుక్కులు మంజూరు చేయరాదని కోరారు.




# కష్ట జీవుల పాదయాత్రను జయప్రదం చేయండి : కరపత్రాలు విడుదల



## బికేయంయు జిల్లా కార్యదర్శి తోపు కృష్ణప్ప

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మి క సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించండి చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా ఇతర రంగాలకు నిధులు మళ్లించకుండా పక్కాగా అమలుపరచాలి, ప్రతి ఉపాధి కూలీకి రోజుకి 700 రూపాయలు 200 రోజులు పని దినాలు కల్పించాలి ,ఉపాధి మృతికి ప్రతికూలికి ఏడాదికి 12 వేల రూపాయలు అందించాలి ఏప్రిల్ 21 ,22 తేదీలలో బండ్లపల్లి నుండి అనంతపురం వరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కష్టజీవుల పాదయాత్ర ను జయప్రదం చేయాలని నేడు అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయం వద్ద కరపత్రాలను విడుదల చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడూరు గ్రామ సర్పంచ్ శివయ్య ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పందు గొల్లమని ,తోపు కృష్ణప్పలు మాట్లాడుతూ 2005 సంవత్సరంలో యూపీఏ కేంద్ర ప్రభుత్వం వామపక్ష పార్టీల మద్దతుతో వ్యవసాయ కార్మిక సంఘాలు ప్రజాసంఘాల రాజకీయ పార్టీల దీర్ఘకాలిక ఆందోళన పోరాటాల ఫలితంగా గ్రామీణ కష్టజీవులు పనులు లేక వలసలు ఆకలి చావులు నివారించేందుకు సంవత్సరంలో వందరోజులు 12 గ్యారెంటీ కల్పించే లక్ష్యంతో పార్లమెంట్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చేయబడి పథకంగా ఎంజీఎన్ఆర్ఈ జి ఎస్ రూపొందించబడి 2006 ఫిబ్రవరి రెండవ తేదీన అనంతపురం జిల్లా నార్పల మండలంలోని బండ్లపల్లి గ్రామంలో అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ యుపిఎస్ ఏర్పర్సన్ ,సోనియా గాంధీ ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి అమల్లోకి తీసుకురావడం జరిగింది, గ్రామీణ పేదలకు ఒక వరంగా భావించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి గ్రామీణ పేదలతో మాలాంటి సంఘాలు విస్తృత ప్రచారం చేయడం జరిగింది ఫలితంగా ఈ పథకాన్ని ఉపయోగించుకొని పేదల సమ జీవితాలలో కొంత మేరకు ఆర్థిక వెసులుబాటు కల్పి ంచుకుంటున్నారు. ఈ చట్టం అమల్లో కొన్ని అవకతవకలు ఉన్న మాట వాస్తవం వాటిని సరిదిద్దుకొని కూలీలకు పేదలు న్యాయం జరిగే విధంగా పనులు కల్పించాలని. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించి వలస లాపాలి ఉపాధి హామీ వ్యవసాయానికి అనుసంధానం చేయరాదు మెటీరియల్ కంపోనట్లు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి ,పథకంలో నిధులు పక్కదారి పట్టించరాదు కూలీల భద్రత కోసమే వచ్చిన ఈ చట్టంలోని నిధులన్నీ వారికే కేటాయించాలి కుటుంబ జాబ్ కార్డ్ నిమిత్తం లేకుండా ప్రతి వయోజనకుడికి విడిగా జాబ్ కార్డు ఇవ్వాలి. పని అడిగిన ప్రతి వారికి 200 రోజులు పని దినాలు కల్పించాలి రోజు కూలి 700 రూపాయలు ఇవ్వాలి ప్రతి గ్రూపుకు పని కలిగించాలని పని కల్పించకపోతే ఉపాధి మృతిగా సంవత్సరంలో ప్రతి కూలీకి 12 వేల రూపాయలు అందించాలి ఉపాధి హామీలు యంత్రాలను కాంట్రాక్టర్లను నిషేధించాలి వంద రోజుల పని పూర్తి చేసుకున్న ప్రతి గ్రూపుకు పథకంలో చూపెట్టిన విధంగా ఉపాధి కూలీలకు పనిముట్లు ఇవ్వాలి పని ప్రదేశాలలో టెంట్లు మెడికల్ కిట్లు తాగునీరు అందుబాటులో ఉంచాలి. ఎండాకాలంలో మజ్జిగ సఫర్ చేయాలి. రెండు పూటలా పని విధానం తీసివేయాలి సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలి. మేట్లు వ్యవస్థ తీసుకొని వారికి గుర్తింపు కార్డులు అందజేసి రోజూ అయిదు రూపాయలు పారితోషకం ఇవ్వాలి చేసిన పనికి పేస్లిప్పులు ఇవ్వాలి పోస్ట్ ఆఫీస్ ల ద్వారా వారంలో బిల్లు చెల్లించాలి 10 వారాలుగా పెండింగ్లో ఉన్న పాత బకాయిలు తక్షణం విడుదల చేయాలి పని ప్రదేశాల్లో ప్రమాదంలో మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రాస్య ఇవ్వాలి వడదెబ్బ గాయాలు పాలైతే మెరుగైన వైద్యం సేవలు అందించి కోలుకునే వరకు ఉపాధి వేతనాలు అందించాలి ఉపాధి హామీలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ పక్షపాతాలు ఆపాలి .ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య, ఓబులవారిపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు మల్లిక ,వెంకటరమణ ఎం ,వెంకటరమణ కోడూరు పాల్గొన్నారు.